Regd. No. H. NL. 18.

12 పేజీలు 75 పైసలు

14-10-1983 శుక్రవారం

రాజేశ్వరి స్టీల్స్
హోల్‌సేల్ ఇనుపవ్యాపారము
డీలర్స్ : రాశి సిమెంటు
పాతపోస్టాఫీసురోడ్-శిరామహల్ ప్రక్కన
నెల్లూరు - 524 008
ఫోన్: Off. 3732-5717
మావద్ద రాడ్స్టీల్స్, ఆంగ్లేరులు, రాండ్స్, సిమెంటు హోల్‌సేల్‌గా సరసమైన ధరలకు లభించును. వెంటనే సంప్రదించండి.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 54 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 41

హై-ఫ్యాషన్ సూటింగ్స్, షర్టింగ్స్ మా రేజి స్పెషల్ డిజైన్సు
VIMAL
విమల్ శిల్క్‌హౌస్
కాపువీధి - నెల్లూరు-1.

# ఎన్. టి. ఆర్. కు మరొక అగ్నిపరీక్ష!

తెలుగుదేశం ప్రభుత్వాన్ని ప్రకృతి కూడా పరీక్షిస్తుందా అన్నట్లు కోస్తా తెలంగాణా ప్రాంతాలకు చెందిన వేలాది గ్రామాలు జలప్రళయంలో చిక్కుకొని విలవిలలాడి పోతున్నాయి. కనీ వినీ ఎరుగని ప్రకృతి వైపరీత్యమిది. ఈ విపత్కర పరిస్థితిని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు ఏవిధంగా ఎదుర్కొంటారు; కొంపాగోడూ కోల్పోయి నిరాశ్రయులైన లక్షలాది పేదసాదలను ఆయన ఏవిధంగా ఆదుకొంటారు. వారి జీవన పరిస్థితులు కుదుటపడేందుకు ప్రభుత్వం ఏవిధంగా వ్యవహరించబోతుంది అని అందరూ ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ఈ విషమపరీక్షలో రామారావు నెగ్గితే ప్రతిష్ఠ చేకూరుతుంది; ఓడితే పరువు పోతుంది.

సరిగ్గా యిదే సమయంలో రాజకీయంగా కూడా తెలుగుదేశంపార్టీకి అగ్నిపరీక్ష ఎదురవుతూంది నవంబర్ రెండో వారంలో పెద్దపల్లి, మార్టూరు శాసనసభ నియోజకవర్గాలనుంచి జరగబోయే ఎన్నికలు ఎన్. టి. రామారావుగారి పదినెలల పాలనపై ప్రజాభిప్రాయం అవుతాయని పరిశీలకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ఐ కూడా ఈ ఎన్నికలను రావేంద్రులకుల సమస్యగా పరిష్కరిస్తూంది.

ఎన్నికలవెంగలి అటుంచి, ఈ రెండు స్థానాలకు అభ్యర్థులను నిర్ణయించడమే

★ హైదరాబాదు లేఖ ★

ఇరుపక్షాలకు కత్తిమీదసాముగా తయారైంది. మార్టూరుకు తెలుగుదేశం అభ్యర్థిగా ఎన్. టి. ఆర్. అల్లుడు డాక్టరు వెంకటేశ్వరరావును నిర్ణయించారు వంశ పారంపర్య రాజకీయాలంటూ ఇందిరా గాంధీని తెగవిమర్శించిన ఎన్.టి.ఆర్. తనదాకా వచ్చేసరికి అల్లుడుగార్ని శాసనసభకు ఎన్నికచేసి మంత్రిచేయాలని తాపత్రయపడుతున్నారన్న విమర్శ అప్పుడే వ్యాపించిపోయింది. తెలుగుదేశంవారు కూడా ఈమాటలంటున్నారు మరి ఇక రేపు ఎన్నికలలో ఎన్.టి.ఆర్. ఈ విమర్శను ఏవిధంగా ఎదుర్కొంటారు, ప్రజలను ఎట్లా ఒప్పించి ఓట్లు సంపాదిస్తారన్నది చూడాలి.

అల్లుడుగారికి శాసన సభ్యత్వాన్ని చిరకానుకగా సమర్పించాలనే చిరకోరికతో రామారావుగారు ముందుగానే పథకంవేసి మార్టూరు స్థానానికి హనుమంతరావు చేత రాజీనామా యిప్పించి, తిరిగి చేర్మన్‌గా ఎన్నిక చేయించారు. లేకపోతే కాంగ్రెసునుంచి వైదొలగి తెలుగుదేశంలో చేరిన బి. తిరుపతి నాయుడు చేర్మన్ కావల్సింది. ఇప్పుడు తిరుపతినాయుడు అసంతృప్తి చెంది వున్నారు. ఆయన్ను కూడగట్టుకరావడం చిన్నపనేమీకాదు. పైగా మార్టూరుకు చెందిన రెండు సమితుల్లో ఒకటి కాసు బ్రహ్మానందరెడ్డిగారి పలుకుబడిలోవుంది. బ్రహ్మానందరెడ్డి, పులి వెంకటరెడ్డిగారలు ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థిని ఓడగొట్టడానికి తమ శక్తియుక్తులన్నీ కేంద్రీకరించబోతున్నారు.

ఐతే కాంగ్రెస్ అభ్యర్థి యింతదాకా ముసుగులోంచి బయట పడలేదు. చాలా పేర్లు వినపడుతున్నాయి; కాపీ కందిమళ్ళ బుచ్చయ్యగార్నే ఖరారు చేసినట్లు తెలుస్తుంది. బుచ్చయ్యకు మంచిపేరుంది. గతఎన్నికలలో ఎన్ టి ఆర్ గాలి విపరీతంగా వున్నప్పుడే గట్టిపోటీయిచ్చి, పది వేల ఓట్ల తేడాతో ఓడిపోయాడు. ఆయన అభ్యర్థి అయితే, పరిస్థితి కాంగ్రెస్‌కు అనుకూలంగా వుండవచ్చునంటున్నారు.

ఇకపోతే పెదపల్లి ఎన్నిక వుంది. ఇది సంజయ్ విచారమంచ్ స్థానం. దీన్ని మంచ్ మళ్ళీ కోరుతూంది, పి.సి. బి. కూడా కోరుతూంది. ఇద్దరిలో ఎవరి

—కొరవ 8 వ పేజిలో

## చెన్నారెడ్డి పార్టీ సిద్ధం!

డాక్టర్ చెన్నారెడ్డిగారి ప్రాంతీయపార్టీ అవతరణకు సన్నాహాలన్నీ పూర్తయ్యాయి; ఇక సుముహూర్తం చూచి కొబ్బరికాయకొట్టడమే మిగిలివుంది. మొన్న ఇందిరాగాంధీ హైదరాబాదు వచ్చినప్పుడు చెన్నారెడ్డిగారు విమానాశ్రయానికి పోకపోవడం, పంజాబ్ విషయంలో ప్రధానిని పనిగట్టుకొని విమర్శించడం - ఇవన్నీ ప్రాంతీయపార్టీ అవతరణకు సూచనలు.

ఇప్పుడు చెన్నారెడ్డి అనుచరులని చెప్పదగిన శాసనసభ్యులు పదిహేనుమంది వున్నారు. ప్రాంతీయపార్టీ అంటూ పెడితే వీరిలో సగం మందైనా చెన్నారెడ్డిగారికి మిగలకపోవచ్చు!

శుభాకాంక్షలు



డా. పి. కృష్ణ ప్రసాదరెడ్డి F. R. C. S.



డా. హేమలత M. B., B. S., D. G. O., D. O, (OBST) DUBLIN D. R. C. O. G., LONDON

గత 10 సంవత్సరాలుగా ఇంగ్లండులో వైద్యరంగంలో వివిధశాఖలలో విశేష అనుభవం సంపాదించి స్వదేశానికి తిరిగివచ్చి
ఒంగోలు పట్టణంలో ప్రశాంత విలసిత ఆరోగ్యనిలయం

అచ్యుతా నర్సింగ్ హోమ్

17-10-83 తేది ప్రారంభిస్తున్న శుభ సందర్భంలో
వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ వారి నర్సింగ్ హోమ్ దిన దిన ప్రవర్ధమానం కావాలని ఆంకాక్షిస్తున్నాము.

యజ. మోహనరావు,
సులోచన.

సులోచన హేచరీస్, నెల్లూరు.

నూతన ప్రారంభం

16-10-83 తేది ఆదివారం ఉదయం 9 గంటలకు

రాఘవ ఐరన్ & సిమెంట్ కంపెనీ

పిమ్మా హోటల్ వద్ద
ట్రంకురోడ్డు :-: నెల్లూరు

అందరికీ ఇదే మా ఆహ్వానము
మా వద్ద టోకుగా-చిల్లరగా ఇనుము. సిమెంటు, రంగులు, హార్డువేరు సరసమైన ధరలకు లభించును.



# ఎరువులు దొరకక రైతులు అల్లాడుతుంటే..

## ..మంత్రిగారికి ఈ స్తబ్దత ఎందుకు?

జిల్లాలో ఎరువుల కొరత ఆందోళనకరంగా తయారైంది. వర్షాకాలంలో వానలు కురిసి, నార్లు సాగుతున్నాయి కదా అని సంతోషించిన రైతు ఎరువులు దొరకక అల్లాడిపోతున్నాడు. బ్లాక్ మార్కెట్లో తప్ప, కంట్రోల్ ధరకు చిన్నెడు ఎరువు కూడా దొరకటంలేదు. యూరియా వేసే అదను: వ్యవసాయదారులు అడిగితే స్టాకులేదని చేతులు వెల్లకిలా వేస్తున్నారు. బ్లాక్‌మార్కెట్లో కావలసినంత దొరుకుతున్నది. వారం పదిరోజులదాకా రు 120 ఉన్నధర, రోజురోజుకూ హెచ్చి యిప్పుడు బస్తా రు 150 లదాకా అమ్ముతున్నది. అదికూడా దొరకటం కష్టంగా ఉంది.

ఆత్మకూరులో సిండికేట్ సేవా సహకార బ్యాంకులో ఒక్కొక్క సభ్యునికి రెండేసి కట్టలవంతున యిస్తున్నారని; అది ఏమూలకూ చాలక రైతులు నానా అవస్థలూ పడుతున్నారని మా విలేకరి రాస్తున్నాడు. ఒక్క ఆత్మకూరులోనే కాదు; జిల్లా అంతటా అదే పరిస్థితి. ఒక సంవత్సరం అతివృష్టి. మరొక సంవత్సరం అనావృష్టివల్ల దెబ్బతింటే, ఈ సంవత్సరం ఎరువుల కొరతవల్ల నష్టపోయేట్టున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. అరచేతిలో వైకుంఠం చూపిన ఎన్. టి. రామారావు కనీసం యూరియా బస్తాలుకూడా సరఫరా చేయలేనంత చేతకానితనంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారే అని రైతులు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

యూరియాలేదా అంటే వ్యాపారుల వద్ద దొరుకుతుంది. కానీ వారు బయట పెట్టడంలేదు. ఇంకా ధర పెరుగుతుందనే ఆశ కావచ్చు. బయట పెట్టాలంటే

### జిల్లావార్తలు

భయమూ కావచ్చు: ఏమైతేనేమి వారు కృత్రిమమైన కొరత సృష్టించి రైతులను దోచుకుంటున్నారు. ప్రయివేట్ వ్యాపారులవద్ద వున్న ఎరువుల స్టాకును వెలికితీసే ప్రయత్నం అధికారులు చేయడంలేదు. వ్యవసాయ శాఖాధికారులు తమకేమీపట్టనట్లు నిర్లిప్తంగా వుండిపోతున్నారు; స్టాకు విడుదలైతే, పంపకం చేస్తామనిమాత్రం శుష్కవచనాలు పల్కుతున్నారు. ఎరువులు ఇంత దారుణంగా బ్లాక్‌మార్కెట్లో విక్రయించడం జరుగుతుంటే, రైతులలో యింత తీవ్రంగా ఆందోళన చెందుతుంటే, జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఎందుకింత నిర్లిప్తంగా, నిమ్మకు నీరెత్తినట్టుండి పోతుందో అర్థంకాదు. కలెక్టరు కుమారి సుజాతారావు ఎందుకీ విషయంలో చొరవగా వ్యవహరించి, రైతులకు సహాయం చేయలేకపోతున్నారో తెలియడంలేదు.

అధికారులే కాదు: సాక్షాత్తు జిల్లా మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులుగారే స్తబ్దుగా వున్నారు. ఆయన 8 తేదీ జిల్లాకు వచ్చారు; ఆరోజునుంచి ఐదురోజులపాటు ఐదు సమితులలో పర్యటన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకున్నారు. ఆయనవెళ్లిన ప్రతి గ్రామంలోనూ రైతులు ఎరువుల బాధలు ఏకరువుపెడ్తూనే వున్నారు; తమకెదురవుతున్న కష్టాలు చెప్పుకుంటూనే వున్నారు. ఐనా మంత్రిగారిలో ఏమీ చలనం కలిగినట్టులేదు.

10 తేదీ నెల్లూరులో బుచ్చిరెడ్డిపాలెం సమితి అధ్యక్షుడు శ్రీ హేమంత సుబ్బారెడ్డి, జిల్లా రైతుసంఘం కార్యదర్శి శ్రీ గునుపాటి రామచంద్రయ్య. జిల్లా వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షుడు శ్రీ స్వర్ణ వేమయ్య మంత్రిని కలుసుకొని ఎరువుల కొరత. బ్లాక్‌మార్కెట్ ధరలు. రైతుల బాధలను గూర్చి వివరించారట. మంత్రిగారు అంతా మౌనంగా విన్నారే కానీ, 'అయ్యో' అనికూడా అనలేదట; ఆందోళన చెందిన ఛాయలే కనబడలేదట. అంతా విని చివరన వ్యవసాయ మంత్రి జానారెడ్డిగారికి రాస్తానని తాపీగా సమాధానం యిచ్చారట.

జిల్లామంత్రి అయివుండి, జిల్లామకం వర పడుతున్న సమస్యకు ఆయన ఏమాత్రం స్పందించక పోవడం దారుణమంటూ శ్రీగునుపాటి రామచంద్రయ్య. తదితర సి.పి.ఐ నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు

వారేకాదు; ఎవరికైనా మంత్రిగారు యింత స్తబ్దుగా వుండటం ఏమిటో ఎందుకో అర్థంకాదు; ఎరువులకొరత వ్యవసాయశాఖ సంబంధించిన విషయం కావచ్చు, అందులో జోక్యం కల్పించుకుంటే మంత్రి జానారెడ్డిగారికి కోపం వస్తుందని శ్రీనివాసులురెడ్డిగారి భయం అయివుండవచ్చు. కానీ ఇది జిల్లా సమస్య. జిల్లా రైతాంగానికి అంతటికీ సంబంధించిన సమస్య; ఆయన జిల్లామంత్రి. ఇందులో ఆయన చొరవగా వ్యవహరించి, దొంగ నిల్వలలో వున్న ఎరువులన్నిటినీ వెంటనే వెలికితీయించి రైతులకు సక్రమమైన ధరకు అందుబాటయ్యేట్లు చూడాల్సిందిగా అధికారులకు ఆదేశించివుంటే ఎంత బాగుండేది? ఎప్పుడో జానారెడ్డిగారికి

—కొరవ 7 పేజీలో

## శెభాష్ విజయకుమార్!




జాతీయ గ్రామీణ క్రీడోత్సవాలలో నెల్లూరు పేరు నిలబెట్టి, జిల్లాకే గర్వకారణమయ్యాడు విజయకుమార్ (మధ్యన, 1వ స్థానంలో నిల్చున్న యువకుడు). విజయకుమార్ 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథముడుగావచ్చాడు; 100 మీటర్ల పరుగు పందెంలో రెండవవాడుగా వచ్చాడు. రెండు పరుగు పందాలలో పాల్గొని రెంటిటిలోనూ బహుమతులు పొందడం విశేషం. జాతీయస్థాయి క్రీడలలో ఒక నెల్లూరు యువకుడు ప్రథమ స్థానం పొందడం కూడా యిదే మొదటిసారి.

విజయకుమార్ క్రీడారంగంలో మరిన్ని విజయాలు సాధించి నెల్లూరు కీర్తిపతాకాన్ని ఎగురవేయగలడని ఆశిస్తున్నాము. చీర్స్ విజయకుమార్!

## ●● శ్రద్ధాంజలి

మా ప్రియతమ నాయకుడు, కావలి తాలూకా పేదప్రజల ఆశాజ్యోతి మాకు అత్యంత ఆప్తుడు, మార్గదర్శి, మా శ్రేయోభిలాషి,



# వేమిరెడ్డి అయ్యపురెడ్డిగారు

(అధ్యక్షులు, పంచాయితీసమితి. కావలి)

**12-10-1983** తేది స్వర్గస్థులైనారు.

ఆయన మరణము మాకు తీరనిలోటు, ఆ ప్రేమాస్పదుని ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

నాయుడు వెంకయ్య
నాయుడు రాంప్రసాద్
ఆరక్ కంట్రాక్టర్స్. కావలి.
గునుపాటి రామిరెడ్డి
సర్పంచ్, కొత్తపాలెం.

# జిల్లావార్తలు

(5 వ పేజీ తరువాయి)

దాని, అది [illegible] చేరి రావలసిన [illegible]. ఈ చోపాళీను నరవవానికా పాటిల్లా గొక మంత్రిగారుండేది? అసలు అప్పటిదాకా రైతులు ఎదుర్కొంటోవున్న ఈ రకం ఇబ్బందులు తెలియనివా? తెలియకపోతే అయ్యేదేనా?

అని రాజయా జవాబుచెప్ప జరిగే పనిదాదు. ఏమాత్రం రాష్ట్రంలేకుండా రైతులకు ఎదురైందింటదని ప్రభుత్వ కర్తవ్యం. జిల్లా కలెక్టరైనా వెంటనే ఈ సమస్యను తీసుకొని రొంగబాజాకుల్లో వేస్తే యూరియా బస్తాలను బయటికి తీయించి, న్యాయమైనధరకు రైతులకు అమ్మించేట్లు చూడకపోతే రైతులు నష్టమే పొందారు.

## బిట్రగుంట ఎరువులహోమీ

కావలి తాలూకా పాత బిట్రగుంటలో 8 తే. తారీఖు వ్యవసాయ పెట్టుబడిం పశోత్సవ సందర్భంగా ఏర్పాటైన రైతుసమ్మేళనానికి కావలి వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ డి. ఇ. [illegible] ఎరువు [illegible] [illegible] ఎరువులు [illegible] అని వారు రైతులకు సలహా యిచ్చారు. [illegible]

ఆ సభలో జావారి [illegible] [illegible] శ్రీ ఎం.ఎం. రామయ్య మాట్లాడారు; సమితి వైస్ ప్రెసిడెంట్ శ్రీ కె. [illegible] శ్రీ వేణు [illegible] [illegible] ప్రసంగించారు.

## పాతనాష్టరం చెరువు డిపో

అక్కడా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] శ్రీ ఎం. శ్రీనివాసులు నాయుడు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిని కలెక్టరు గ్రామ రాజకీయాల [illegible].

## ఆత్మకూరురోడ్డులో బస్సులు,

ఆత్మకూరులో బస్సులు తెచ్చి నట్టనడి రోడ్డులో పెడ్తున్నారు. ప్రయాణికులు దిగడం ఎక్కడం అంతా అక్కడే. ఈ లోపల రోడ్డంతా ఆక్రమించుకొనడంవల్ల, రోడ్డుమీద వచ్చేపోయేవారికి ఇబ్బందిగా వుంది. పైగా బస్సులు మితిమీరింగా రావడం పోవడం చూస్తుంటే, ఎప్పుడెవరి ప్రాణాలకు ముప్పువస్తుందోనని జనం బిక్కుబిక్కుమంటుంటారు.

బస్సులు కాస్త ప్రక్కన ఆపుకొంటే ప్రయాణీకులకు సౌకర్యం. పాదచారులకూ ఇబ్బంది వుండదు. అలాగే బస్సులు రోడ్డుమీద ఆపవద్దు, ప్రక్కన ఆపుకోండి. అని చెప్పేవారు. చెప్పగలిగినవారు ఎవరు? పోలీసువారు చెప్పవచ్చు. కానీ పాపం వాళ్ళెన్ని మొగాలో!

## రేబాల కాలనీ ప్రారంభోత్సవం

బుచ్చిసమితి రేబాలలో 60 ఇళ్ళ కాలనీకి ఎరిగ్రమం సాయిరెడ్డిగారు 9 తేదీ ప్రారంభోత్సవం చేశారు. ఒక్కొక్క యిల్లు ఆరువేలు రూపాయలు; ఇళ్ళు బాగున్నాయి. మంత్రి శ్రీ శ్రీనివాసులు రెడ్డికూడా సభలో పాల్గొన్నారు. [illegible] గాంధీ ఎలక్ట్రిఫికేషన్ చేశారు. కాలనీలో రోడ్లు వగైరా సౌకర్యాలు గాను రూ20వేలు మంజూరు చేయనున్నారు.

బి.వ. చేర్మన్ డాక్టర్ [illegible] కూడా మాట్లాడారు; సమితి అధ్యక్షులు శ్రీ సామంతు సుబ్బారెడ్డి స్వాగతించారు; బి డి ఓ. శ్రీ పి రామాకృష్ణయ్య వందనాలు చెప్పారు.

దీనికిముందు మంత్రి శ్రీ శ్రీనివాసులు రెడ్డి [illegible] గిరిజన బాలికల హాస్టల్ [illegible] [illegible] మహిళా మండలి భవనానికి పునాదిరాయి వేశారు; [illegible] డిస్పెన్సరీకి ప్రారంభోత్సవం చేశారు. ఈ డిస్పెన్సరీకి శ్రీమతి గొట్టి గుండ లక్ష్మమ్మ లక్షరూపాయలు విరాళం యిచ్చారు; డిస్పెన్సరీకి ఆమె పేరు పెట్టారు.

## గూడూరు హాస్పిటల్‌లో మంత్రి

ఆరోగ్యమంత్రి శ్రీ ఎస్. రామమునిరెడ్డి నిన్నటి గూడూరు ప్రభుత్వాస్పత్రికి ఆకస్మికంగా తనిఖీచేశారు. రోగులను పరామర్శించి, వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు; నిరుపయోగంగావున్న బ్లడ్‌బ్యాంక్, ఎక్స్‌రే విభాగాలను చూశారు. స్టాక్‌రూం చూడాలంటే తాళాలు లేవన్నారట. మెడికల్ ఆఫీసరు డాక్టర్ బి. నిర్మలమ్మ బదిలీ అయ్యారు గనుక ఆమె హాస్పిటల్‌కు రాలేదట; హాస్పిటల్ ప్రక్కనేవున్నా ఆమె క్వార్టర్సుకు చెప్పి పంపితే రానని చెప్పారట. ఇంట్లో వుండి లేనని చెప్పారని మంత్రి కోప్పడ్డారు. తర్వాత డి ఎం ఓ డాక్టర్ వై. చంద్రశేఖరరావు గారు తాళాలు తెప్పించారు; స్టాకుతనిఖీ చేసి తృప్తికరంగా లేదని మంత్రి అన్నారు.

గూడూరు హాస్పిటల్ పరమ అధ్వాన్నంగా వుంది. బ్లడ్‌బ్యాంకు నామమాత్రం; రోగులకు తెలుసును పోలా [illegible] ఇక ఎప్పుడూ వసతులు పోర్లాడుతుంటాయి. మంత్రిగారి మెరుపుదాడితోనైనా అవ్యవస్థ [illegible] [illegible] మారుతుందేమో చూద్దాం!

## పాతబిట్రగుంట 'అమ్మ'

కావలితాలూకా పాతబిట్రగుంటలో ఇటీవల ఒక 'అమ్మ' అవతరించిందట. ఆమెకు పాతికేళ్ళ వయస్సు వుంటుంది; బ్రహ్మంగారి మనుమరాలు తనను ఆవహించి వుందని చెప్తూ, ఒక పాండీలోటి [illegible] గుంజుతున్నదట. అక్కడికి పన్నెండుమైళ్ళలోని కొవ్వూరు తాలూకా [illegible] చెందిన కొన్ని కుటుంబాలవారు ఆమెవల్ల చిక్కుల్లో చిక్కుకున్నారట; మిగతావాళ్ళని కూడా [illegible] ఆమె వారి భయపెడ్తుందని ఆ గ్రామ యువకులు రాశారు.


అమ్మలకు దాడాలకు ఈ దేశంలో కొరతేముంది? జనం నమ్మినంతకాలం మోసపోయినంతకాలం వాళ్ళు పుట్టుకొస్తూనే వుంటారు. అప్పుడప్పుడు 'దిగంబర దేవత' మంగవ్వలాంటి వారి నిజరూపాలు బయటపడినా, మన మూఢవిశ్వాసం మాత్రం మొండికెత్తిన మోటరి మనల్ని వదలదు!

విజయదశమి శుభాకాంక్షలతో–

అందరికీ అందుబాటులో అన్ని సైజుల రెడీమేడ్ దుస్తులకు

**భరణీస్**

షైరింగ్ అండ్
16/44, నేదురుమల్లి
ట్రంకురోడ్డు-నెల్లూరు
ఫోన్ నెం 3444




విజయదశమి శుభాకాంక్షలతో




పొగతోట – ట్రంకురోడ్డు
నెల్లూరు-524 001

## నర్సు కావలయును

అనుభవము కలిగిన ANM నర్సు కావలయును వివరములకు:
డా॥ బి. రోశయ్య
(పద్మా నర్సింగ్ హోమ్)
పొగతోట, నెల్లూరు
(సా॥ 4–6 గం॥ మధ్య సంప్రదించండి.)

## జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | 40-00 |
| ఆరునెలలకు .. | 20-00 |

## త్యాగరాజ గానసభ నెల్లూరు

(రిజిష్టర్డు)


15–10-83 శనివారం సా॥ 6-30 గంటలకు
నెల్లూరు రేబాల లక్ష్మీనరసారెడ్డి పురమందిరమున
శ్రీ తిరుత్తణి ఎస్.కె. కృష్ణమూర్తి అండ్ పార్టీ
వారిచే గొప్ప గాత సంగీత కచ్చేరి టిక్కెట్టు ప్రోగ్రాము రోజు హాలువద్ద దొరుకును

మనవి : మీ సంవత్సర సభ్యత్వరుసుము చెల్లించగోరడమైనది.
సంవత్సర సభ్యత్వ రుసుము రూ. 60/–లు

## ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# సుజాత నర్సింగ్ హోమ్

15/970 వెంకట్రామపురం – నెల్లూరు   ఫోన్: 3680



ప్రారంభింపబడి విజయదశమికి యేడాది నిండిన ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మానవత దృక్పథానికి అంకితమౌతున్న

డా. కె. వి. రమణయ్య M.B., B.S., డా. కె. సుజాతాదేవి M.B., B.S., గారలకు

హృదయపూర్వక శుభాకాంక్షలు

తెలుపుతూ– నర్సింగ్ హోమ్ వారి ఆశయాలకూ ఆదర్శాలకూ, ప్రతిఫలం కావాలని మెండుగా ఆకాంక్షిస్తూ.

–మిత్రులు, శ్రేయోభిలాషులు.

# శుభాకాంక్షలు



డా. వి. కృష్ణప్రసాద్‌రెడ్డి, F. R C. S.;



డా. హేమలత, M. B., B. S., D. G. O.
D. O (Obst) DUBLIN
D. R. C. O. G., LONDON.

దశాబ్దిపాటు ఇంగ్లండులో వైద్యరంగంలో వివిధ శాఖలలో విశేష అనుభవం సంపాదించి స్వదేశానికి తిరిగివచ్చి

ఒంగోలు పట్టణానికి వన్నెతెచ్చేవిధంగా

# అచ్యుతా నర్సింగ్ హోమ్

**17-10-83** తేది ప్రారంభోత్సవం జరుపుకొంటున్న శుభ సందర్భంలో వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ వారి నర్సింగ్ హోమ్ అందరికి అందుబాటులో దినదిన ప్రవర్థమానం కావాలని ఆకాంక్షిస్తున్నాము

---

**యణ. జి. ఆర్. రెడ్డి**
మేనేజింగ్ డైరెక్టర్
ఇణస్ట్రుమెంటేషణ ఇంజనీయర్స్
హైదరాబాదు

---

**బి. ఎస్. రెడ్డి**
మేనేజింగ్ పార్ట్‌నరు
అలైడ్ ఎక్స్‌పోర్ట్సు & ఇంపోర్ట్సు
గూడూరు

---

**క్వాలిటీ సర్జికల్స్**
9ఎ, జె వి. ఆర్. బిల్డింగ్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు.

---

**నాయుడు దశరథరామిరెడ్డి**
ఫెర్టిలైజర్స్ డీలర్
నవాబుపేట, నెల్లూరు.

---

**జి. కృష్ణారెడ్డి**
ఇండేన్ గ్యాస్-నెలూరు.

---

**డా॥ సి. సింగయ్య**
కందుకూరు

---

**డా॥ వి వై. కోటారెడ్డి**
కందుకూరు.

---

**డా॥ డి. సుధాకరరెడ్డి**
ఆదర్శ నర్సింగ్ హోమ్
ఒంగోలు

---

డా॥ ఎస్. రామచంద్రచౌదరి
B.Sc., M.B.B.S. D.C.H. (London)
ENGLAND.

---

డా॥ దేవిరెడ్డి ఆదిశేషారెడ్డి
దేవాన్. ఇంగ్లాండు.

---

డా॥ వి. శ్రీనివాసులురెడ్డి
M.S., (Opt.) D.O. (Opt.) Dublin
F.F.C.A (Austria), ENGLAND.

---

**నవనాథరావు**
సిద్దార్థ లేబొరేటరీస్-నెల్లూరు.

---

**మమత లేబొరేటరీస్**
ఒంగోలు

---

**నల్లపరెడ్డి వేణుగోపాలరెడ్డి**
కరేడు-ప్రకాశంజిల్లా

---

**ఎల్. వి. రమణారెడ్డి**
లక్ష్మీపురం-నెల్లూరు.

---

**ఇనకొల్లు వెంకటేశ్వర్లు**
సింగరాయకొండ

Edited, Printed & Published by N. SreeRamamurthy at the Zamin Ryot Press, Thippirajuvari Street, Nellore. (A. P.)